శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాష్ట్రస్థాయి పోటీలకు నందవరం మోడల్‌స్కూల్ విద్యార్థులు



**మర్రిపాడు జనవరి 29 ప్రభాతవార్త** జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలు నెల్లూరు నగరంలో జనవరి 28,29 తేదిలలో స్థానిక డిఎస్‌ఆర్ జడ్పి బాలుర హైస్కూల్ నందు నిర్వహించారు.ఈ పోటీలలో మర్రిపాడు మండలం నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు.ఈ విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథమ్యాటికల్ మోడలింగ్ విభాగంలో పైతగార్స్ సిద్ధాంతం ఉపయోగించి సముద్ర జలాలో తిమింగలాను కాపాడే గణిత నమూనాను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.గణిత ఉపాధ్యాయుడు సరసా శ్రీనివాస్‌కుమార్ మార్గ దర్శకంలో పదోవతరగతి విద్యార్థులు అనన్యచరిత, కుసుమా,హిభాజా,శ్రీలక్ష్మి, ఈపోటీలలో పాల్గోన్నారు.రాష్ట్రస్థాయి పోటీకలకు ఎంపికైన విద్యార్థులను నందవరం ఆదర్శ పాఠశాల ఫ్రిన్సిఫల్ శారదాకుమారి,పేరెంట్స్ కమీటి చైర్మన్ చిట్టెంరాధా,విద్యార్థులను అభినందించారు.

## ప్రజా సమస్యల సాధనకై జనసేన పాదయాత్ర




**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజలకు తలియజేసేందుకు జనసేన నగర కార్యదర్శి గనుకుల కిషోర్ ఆదివారం మినీబైపాస్‌లోని జ్యోతిరావు పూల విగ్రహం వద్దనుండి బాలాజీనగర్ మెయిన్‌రోడ్డు మీదుగా సంక్రాతి సెంటర్ వరకు పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ నగరంలో వైకాపా గుండెల్లో గుబులు మెదలైందన్నారు. ప్రజలను మభ్యపెటేందుకు ఎడా పెడా శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో అభివృది మచ్చుకకు కూడా కనపడటంలేదని, కాంట్రాక్టర్లు రాష్ట్రం వైపు చూడటానికే భయపడుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వం కోసం చేసిన పనులకు సంబందించిన బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక భలవంతపు మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పనులు అంటేనే కాంట్రాక్టర్లు పరుగులుతీస్తున్నారన్నారు. ఓ పతకానికి సంభందించిన నిధులను వేరే పతకాలకు మళ్లించి నూతన కాంట్రాక్టర్లును తీసుకువస్తున్నా పనులు మాత్రం పూరైయ్యే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మెదలుకుని మంత్రులు, ఎమె ్మల్యేలు, మండల నాయులు వరకు నిత్యం తమ అధినేత పవన్‌కళ్యాణ్ ను దూషించటమే పనిగా పెట్టుకున్నట్లుందని వీరికి రాష్ట్రాబి ఊసే లేదన్నారు. అవసరం లేని, సంక్షేమాన్ని ప్రజలకు ఇస్తూ రాష్ట్రాన్నిఅప్పుల పాలు చేశారని దుయ్యట్టారు. వేల కోట్ల రూపాయాల ప్రజాధనం గ్రావెల్,ఇసుక, అక్రమలేఅవుట్‌ల పేరుతో వైకాపా నాయకుల జోబుల్లోకి వెలుతుందని ఆరోపించారు. దీనిని నివారించేందకు ప్రజా సంక్షేమం కోసం విలాసవంతమైన జీవితాన్ని వదిలి ప్రజా క్షేత్రంలోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను అందరూ ఆదరించాలని కోరారు. తమ పార్టీని బలోపేతం చేయటంలో భాగంగా గత రెండురోజులుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇండ్లకు వెల్లి వారి బందువులు, మిత్రుల మద్దతులను కోరటం జరిగిందన్నారు. నాయుకలు ప్రజా సమస్యల సాధకై పోరాటాలు చేయ్యాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో జనసేనదే అధికారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల, ప్రశాంత్‌గౌడ్, అమీన్, చిన్న,యాదవ్, హేమంత్, ప్రతాప్, బాలు, మల్లి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌ను ప్రారంభించిన టయోటా

**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** ఎంపీవీ విభాగంలో అగ్రగామిగా ఉన్న టయోటా నూతన ఉత్పాదన న్యూ ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్‌ను ప్రారంభించటం జరిగిందని టయోటా కిర్లోస్కర్ మెటార్ సేల్స్,స్ట్రాటజిక్ మార్కెటింగ్ అధికారి అతుల్‌సూద్ పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2005 లో భారదేశానికి ఇన్నోవాను పరిచయం చేశామన్నారు. నాటినుండి నేటి వరకు ఎంపీవి విభాగంలో ఈ వాహనాన్నికి ఎదురు లేదన్నారు. వినిమోగదారుల సౌకర్యాలను, ఎప్పటికప్పుడు దృషిలోఉంచుకుని అనేకమార్లు ఈ వాహనాకిని మార్పులు చేస్తూ నూతన హంగులను అద్దుతున్నామన్నారు. ఇన్నోకా క్రిస్టా, ఇన్నోవా హైక్రాస్‌ల బుకింగ్స్‌కోసం వినియోగదారులు, ఆన్‌లైన్‌లేదా షోరూం లలో చేసుకోవచ్చున్నారు. నూతన ఇనో ్నవా క్రిషా నాలువు వేరియంట్లలో లబిస్తుందన్నారు. జీ, జివిక్స్, విఎక్స్,జెడ్ఎక్స్ లలో ఐదు రంగులైన పెరల్‌క్రిష్టల్ షైన్, సూపర్‌వైట్, సిల్వర్, ఆటిట్యూట్ బ్లాక్, అవాంత్ గ్రేడ్ బ్రాంజ్‌లలో లభిసు ్తందని, కేవలం రూ.50వేలు చెల్లించి వినియోగదారులు వారి వాహనాన్ని బుక్‌చేసుకోవచ్చున్నారు. పవర్,టార్క్, ఇంజన్ డ్యూరబులిటీ, వంటి విషయాల్లో టయోనా వినియోగరాదుల నమ్మకాన్ని కాపాడుతుందనటంలో సందేహంలేదన్నారు. నూతన టెక్నాలజీ, నూతన పవర్, నూతన హంగులను ఆదరించే వినియెగదారులు ఈ వాహనాన్నికూడా ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మాస్టర్స్‌బ్యాడ్మింటన్ పోటీలు



**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** శనివారం నగంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంనందు జిల్లాస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు, రాష్ట్రస్థాయి పోటీల ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఎంపికలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడ ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు.35నుండి 75 సంవత్సరాల వయస్సు ఉన్న క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో 51 జట్లు పాల్గొనటం గర్వకారణమన్నారు. ఈ ఎంపికల్లో గెలుపొందిన క్రీడాకారులు పిబ్రవరి2నుండి 5వరకు ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కోచ్ వెంటేష్, క్రేజీ షటిల్స్‌మెడీ శంకరనారాయణ, పంచేటి వెంకటనారాయణరావు, చంద్రారెడ్డి, డాక్టర్ యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డంపింగ్ యార్డు పనులు ప్రారంభం



**కొండాపురం, జనవరి 29 ప్రభాతవార్త** ఎట్టకేలకు మర్రిగుంట గ్రామంలో అపరిష్కృతంగా వున్న డంపింగ్ యార్డు సమస్య ఆదివారం పరిష్కారమైంది. పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు డంపింగ్ యార్డు పనులు ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. చివరకు కోర్టు అనుమతి వున్నా కూడా డంపింగ్ యార్డు పనులు ప్రారంభం కాలేదు. శనివారం ఎంపిడివో, ఎస్ఐతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు మర్రిగుంటకు వెళ్లారు. అయితే గ్రామానికి చెందిన ఇండ్ల చినవెంకయ్య అనే వ్యక్తి ఇక్కడ డంపింగ్ యార్డు నిర్మిస్తే తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. దీంతో అధికారులు వెనుతిరిగారు. అయితే రాత్రికిరాత్రి ఏమి జరిగిందో తెలియదు కానీ ఆదివారం ఉదయం కొండాపురం ఎస్ఐ జిలానీబాష మర్రిగుంట సర్పంచ్ దార్ల గోపీకి ఫోన్ చేసి ఆ స్థలంలో పనులు ప్రారంభం చేసుకోవాలని తాను కూడా సిబ్బందితో వస్తున్నానని సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సిబ్బందితో గ్రామానికి వెళ్లి డంపింగ్ యార్డు నిర్మించే స్థలం వద్దకు చేరుకున్నారు. అప్పటికే సర్పంచ్, ఉపాధి సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి ముగ్గు పోశారు.

## 3నుండి రాష్ట్రస్థాయి కెడెట్ జూడో పోటీల నిర్వహణ

**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** ఫిబ్రవరి 3నుండి 5వ తేదీ వరకు కర్నూలుజిల్లా నందికొట్కూరులో రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కేడెట్ జోడో పోటీలను నిర్వహించున్నామని ఏపీజూడో అసోసియేషన్ అధ్యక్ష్య, కార్యదర్శులు ఆనం రామకిషోర్‌రెడ్డి, బి.శ్రీధర్‌లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రజూడో పోటీల్లో సత్త చాటిన క్రీడాకారులను జాతీయ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు.

రాష్ట్రజట్టుకు ఎంపికైన క్రీడాకారులకు వచ్చే నెల 17నుండి 21 తేదీ వరకు చెన్నైలో పోటీల్లో పాల్గొంటారన్నారు. కర్నూలులో జరిగే ఈ పోటీలను శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ ్ధరెడ్డి ప్రారంభించం జరుగుతుందని వారు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ముగిసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** జిల్లా విద్యాశాఖ, జిల్లా సైన్స్ కార్యాలయంల సంయుక్త ఆద్వర్యంలో గత రెండురోజులుగా నగరంలోని స్థానిక పొదలకూరురోడ్డు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆదివారం రెండవరోజుతో ముగిసింది. జిల్లాస్థాయి పోటీల్లో 186 నమూనాలను విద్యార్థులు ప్రదర్శించా అందులో ఉత్తమంగా నిలిచిన 10 నమూనాలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్బంగా స్థానిక పాఠశాలలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచ క్రవర్తి పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులు మేధాశక్తిని పెంచుకోవటం వలన ఉపాధి అకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. వినూత్నంగా ఆలోచించే వారి నుండే నూతన ఆవిష్కరణలు ఆవిష్కృతం అవుతాయన్నారు. విద్యార్థులు నూతన సైన్స్‌పై అవగాహన పెంచుకునేలా ఉపాద్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో వృత్తినైపుణ్యాలను పెంపొందించేందుకు, పౌష్టికాహారాన్ని అందించేందుకు రాష్ట్రప్రభుత్వం వందల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందకు నాడు నేడు పనుల దా ్వరా కోట్లరూపాయలు ఖర్చుచేయటం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్థి దిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అబిమతమన్నారు. పాఠశాల విద్యాశాఖ జాయింట్ డెరెక్టర్ మువ్వారామలింగం మాట్లాడుతు రాష్ట్రస్థాయి పోటీలకు 10మంది విద్యార్థులు ఎంపిక కావటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా జిల్లా విద్యార్థులు సత్తాచాటాలని కోరారు. అనంతరం రా ష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరే ్జడి సుబ్బారావు, సర్వశిక్షఅభియాన్ పిఓ ఉషారాణి, ఇన్‌చార్జ్ డిఈఓ గ్లోరీకుమారి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయులు ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గొంతు కోసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**సైదాపురం, జనవరి 29, ప్రభాతవార్త:** దేగపూడి - బండేపల్లి కాలువ పనులను నిలిపివేసి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి సుమారు 25వేల ఎకరాలకు సంబంధించిన రైతుల గొంతు కోశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని కట్టుబడిపల్లి గ్రామ సమీపంలో పనులు నిలిపివేసిన దేగపూడి - బండేపల్లి లింక్ కెనాల్ కాలువను రైతులతో కలిసి ఆయన ర్యాలీగా వెళ్లి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువ పనులు పూర్తి అయితే సైదాపురం, పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం మండలంలోని 30 గ్రామాల్లోని సుమారు 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అయితే వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కమీషన్‌ల కోసం కక్కుర్తి పడి రైతుల నోట్లో మట్టి కొట్టి వారి గొంతు కోశారని తెలిపారు. నిద్ర లేచి నోటు కట్టను లెక్కబెట్టుకోవడమే అతనికి పనైపోయిందన్నారు. ఈ కెనాల్ నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వ హయాంలో భూసేకరణ చేసి కొంత మేర పనులు చేపట్టడం జరిగిందని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కాలువ పనులు చేపట్టకపోవడంతో సాగునీటి కోసం రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాకాణి అక్రమ దందాల కోసం ఆపేసిన దేగపూడి - బండేపల్లి, సోమశిల దక్షిణ కాలువ పనులను వెంటనే చేపట్టకపోతే రైతులు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ పూర్తిగా మూత పడిపోయిందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులపై సుమారు రూ.90 కోట్లు నొక్కేసిన ఘనత వ్యవసాయ శాఖా మంత్రిదన్నారు. అలాగే నకిలీ పత్రాలు తయారు చేయడమే కాక ఆ పత్రాల కేసు ఫైళ్లను కోర్టులో నుంచి లేపేసి సీబీఐని జిల్లాకు తీసుకొచ్చిన ఘనత కాకాణిదేనని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. నేను ఓడిపోయినా ఇంట్లో కూర్చోకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కండలేరు అటవీ క్లియరెన్స్‌లను సాధించి 1.3 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు రావూరు రాధాకృష్ణమనాయుడు, సైదాపురం మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు



**బిట్రగుంట, జనవరి 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని ఫుట్‌బాల్ సెవెన్ గ్రౌండ్ నందు మూడు రోజులుగా జరుగుతున్న అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు ఆదివారం ముగిసాయి. మొత్తం మూడు రాష్ట్రాల నుండి 24 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో ఆరీఫ్ మెమోరియల్ బిట్రగుంట, ద్వితీయ స్థానంలో చెన్నై సిటీ పోలీస్, తృతీయ స్థానంలో గద్వాల్ టీమ్ విజేతలుగా నిలిచారు. విజేతలకు కావలి రూరల్ సిఐ రాజేష్ బహుమతులు పంపిణీ చేశారు. మొదటి బహుమతిని జిల్లా ఫుట్‌బాల్ కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి 30 వేల రూపాయల నగదు, షీల్డ్‌ను, రెండవ విజేతకు మండల వైసిపి యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు 20 వేల రూపాయల నగదు, షీల్డ్, మూడో విజేతకు బోగిరి మోసెస్ జ్ఞాపకార్థం బోగిరి ప్రభాకర్ పది వేల రూపాయల నగదు, షీల్డ్‌ను దాతలుగా అందజేశారు. సిఐ మాట్లాడుతూ బిట్రగుంటలో కనుమరుగైపోతున్న ఫుట్‌బాల్ క్రీడకు బిట్రగుంట ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వాహకులు మేకల కిరణ్‌కుమార్, నాగరాజు, బంతోని తదితరులు ప్రోత్సహించి నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు.బిట్రగుంట ఎస్ఐ చిన బలరామయ్య, ఎంపిటిసి సభ్యులు ఎ.కె. సుందర్‌రాజ్, వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు, నిర్వాహకులు, గెలుపొందిన జట్లు పాల్గొన్నాయి.

# విద్యార్థిని కొట్టిన టీచర్‌ని మందలించిన గ్రామస్తులు

**ఉదయగిరి జనవరి 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం హైస్కూల్‌లో 8 వ తరగతి చదువుతున్న లాకా మనిషాను ఇంగ్లీషు టీచర్ చంద్ర శ్రీనివాసరావు విచక్షణా రహితంగా కొట్టిన ఘటన శనివారం జరిగింది. పక్కన వున్న విద్యార్థిని పెన్సిల్ అడిగిందన్న కారణంతో లాక మనిషాను రక్త గాయాలు అయేటట్టు కొట్టాడని వారు తల్లిదండ్రులు తెలిపారు.ఈ విషయం గ్రామపెద్దలు కు తెలిపడంతో గ్రామస్తులు ఉపాధ్యాయుడ్ని మందలించినట్లు తెలిసింది.ఈఘటనపై తల్లిదండ్రులు మాట్లాడుతు కారణం లేకుండా తమ బిడ్డను విచక్షణా రహితంగా కొట్టి రక్త గాయాలు చేయడం వలన బాలిక విపరీతంగా భయపడి జ్వరం వచ్చిందని తెలిపారు.ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు తప్పు చేసిన విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడంలో ఉపాధ్యాయులకు పూర్తి హక్కు వుందని క్రమశిక్షణ పేరుతో మూర్ఖంగా విద్యార్థులపై దాడి చేయడం సరికాదని హెచ్చరించారు.ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు పై అదికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# టిడిపి నేతలు బీద రవిచంద్ర, మాలేపాటి గ్రావెల్ దొంగలు



**కావలి, జనవరి 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పాలనలో మూడవ రైల్వే లైన్ కోసం వేలాది క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌ని తోలిన గ్రావెల్ దొంగలు బీద రవిచంద్ర, కావలి టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఇద్దరు నేతలు వేల టన్నులు గ్రావెల్ ఎత్తారన్నారు. ఆ గ్రావెల్ ఎటు వెళ్లిందో తేల్చాలన్నారు. పనిగట్టుకొని తామేదో గ్రావెల్ దందాకు పాల్పడుతున్నట్లు టిడిపి నేతలు విమర్శించడం తగదన్నారు. రైతు పొలంలో మట్టి తోలుకొని ఆ రైతుకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా వేధిస్తున్న వారు నీతిమంతులా అని ఆయన ప్రశ్నించారు. రింగ్ మాస్టర్ నారాయణ అధికారులను వేధించిన తీరు, ఆనాటి టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర అధికారులను ఏ విధంగా బ్లాక్ మెయిల్ చేశారో గతంలో చూశామన్నారు. కాంట్రాక్టర్లను పర్సెంటేజిలతో వేధించింది ఎవరో ప్రజలందరికి తెలుసునన్నారు. తాము సత్యశీలురని చెప్పడం లేదన్నారు. జగనన్న లేఅవుట్లకు, రోడ్ల ఏర్పాటుకు గ్రావెల్ తోలి వుండవచ్చునన్నారు. మరెవరైనా కొద్దోగొప్పో గ్రావెల్‌ను తీసుకెళ్లి వుండవచ్చునన్నారు. అంతేతప్ప గ్రావెల్ మాఫియా అంటూ వైసిపి నేతలపై బురదజల్లడం మంచిపద్ధతి కాదన్నారు. గ్రామాలలో తెలుగుదేశం వారు వేసిన శిలాపలకాలు తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. తెలుగుదేశం నేతలు అధికారులను బెదిరిస్తున్నారన్నారు. ఒక నేత మున్సిపల్ కమిషనర్ ఇంటికి వెళ్లి బెదిరిస్తే, మరో నాయకుడు బీద రవిచంద్ర ఆర్డీవోని బెదిరించారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రలో దున్నపోతులా వున్న పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు పోలీసుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత దారుణమన్నారు.

**ప్రజల్ని బెదిరించే అధికారుల్ని బదిలీ చేయడంలో వెనుకాడం..**

అవినీతికి పాల్పడినా, ప్రజలకు పనులు చేయకుండా అధికారులు బెదిరించినా వారిని బదిలీ చేయడంలో వెనుకాడే ప్రసక్తే లేదని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరికలు చేశారు. విలేకర్లకు కామన్‌సెన్స్ వుండాలన్నారు. పచ్చమీడియా రాతలను ప్రజలు నమ్మవద్దన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. లంచాలు అడిగిన అధికారుల సమాచారాన్ని అందజేస్తే కఠిన చర్యలు గైకొంటామని హెచ్చరికలు చేశారు. పట్టణంలో చట్టవిరుద్ధంగా నిర్మాణాలు, అపార్ట్‌మెంట్ నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. చట్ట పరిధిలోనే నిర్మాణాలు జరగాలని అధికారులకు హెచ్చరికలు చేశారు. అవినీతికి చరమగీతం పాడతామన్నారు.

**మెరుగైన పరిపాలన అందిస్తున్నాం...**

మెరుగైన పరిపాలన అందించేందుకు ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వాలంటీర్‌కు ఇద్దరు గృహ సారధుల్ని ఏర్పాటు చేసి జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి పథకం లబ్దిదారులకు అందేలా పాటుపడుతున్నామన్నారు. పరిపాలనకు నిదర్శనం కేంద్రం పోలీస్ శాఖ, ఇతర శాఖలకు ఇచ్చిన అవార్డులేనన్నారు. ప్రతి సచివాలయానికి 25 లక్షలు అందించి ఈ ప్రభుత్వం అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. గత తెలుగుదేశం పాలనలో పనులు చేయలేక నిలిచిపోయిన అభివృద్ధి పనులైన పెద్దపవని బ్రిడ్జి, తుమ్మలపెంట రోడ్డు, తదితర వాటిన్నంటిన తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే పచ్చమీడియా ఎలాపడితే అలా రాతలు రాస్తోందని దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమాం ౯రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, పందిటి కామరాజు, కుందుర్తి కామయ్య, కుందుర్తి శీనయ్య, కనపర్తి రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), మండలి కృష్ణారావు, నాగేశ్వరమ్మ, పరుసు మాల్యాద్రి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## శ్రీనిధి రికవరీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**సీతారామపురం జనవరి 28 ప్రభాతవార్త** పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న శ్రీనిధి రుణాలను చెల్లించకుండా మిగిలిపోయిన మొండి బకాయిల్ని వేగవంతంగా రికవరీ చేయాలని శ్రీనిధి మేనేజర్ హరీష్‌కుమార్ తెలిపారు. శనివారం డిఆర్‌డిఏ వెలుగు ఎపిఎండిడబ్ల్యూ సుధాకర్‌రావు తో కలిసి గుండెపల్లి గ్రామంలో పర్యటించారు.మండలంలోని 20గ్రామ సంఘాలలోని ఓబి విఓఎలు నాలుగు క్లస్టర్లలలోని సిసిలు తమ పరిధిలో శ్రీనిధి రుణాలు తీసుకున్నవారి వద్ద వెంటనే రుణాలను రికవరీ చేయాలన్నారు.అనంతరం ఏపిఎం సుధాకర్‌రావు మాట్లాడుతు తమ ఎజెండాలోని ముఖ్యమైన పొదుపులు సభ్యత్వ రుసుం సిఐఎఫ్ ఉన్నతి శ్రీనిధి,విఒఆర్ఎఫ్, జగనన్న తోడు విఆర్ఎఫ్ ,ఎంకెఎస్‌పి బ్యాంకు లింకేజి ఓడిలపై చర్చించారు.అదే విధంగా పీడి ఆదేశాల ప్రకారం ప్రతి బుధవారం రికవరీ డే గా నిర్వహించాలని అందులో భాగంగా ప్రతిసిసి లక్షరూపాయాలు,ప్రతి ఇఒఎ 25 రూపాయాల వరకు రికవరీ లక్ష్యంగా నిర్ణయించామని అన్నారు.మొండి బకాయిల రికవీలు మండలాన్ని ప్రగతిలో ఉంచాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో సిసి చెన్నకేశవులు,సంఘబంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల చేత ఇకెవైసి చేయించండి



**సీతారామపురం జనవరి 28 ప్రభాతవార్త** పంటసాగు చేసిన రైతులు విఎఎకు తెలిపి పంట నమోదు తప్పక చేయించుకోవాలని సీతారామపురంమండల వ్యవసాయాధికారి పి .చెన్నారెడ్డి సూచించారు. సీతారామపురం మండలంలోని విఎఎలందరు ఈ పంట త్వరితగతిన నమోదు చేయాలన్నారు.పంట నమోదు ముగిసిన తరువాత విఎఎ,విఆర్ఒ లు రైతుల చేత ఇకెవైసి సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.సీతారామపురంలో పంట నమోదు కార్యక్రమంలో ఎఇఒ నారాయణ, ఇఎఎ వెంకటేశ్వర్లు ,విఆర్ఒ ఖాజామొహుద్దీన్, ఎఎస్ఒ సతీష్ పాల్గొన్నారు.

## బిజెపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి హౌస్ అరెస్ట్



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త** బిజెపి దళిత భరోసా పాదయాత్రను పురస్కరించుకొని ముసునూరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వచ్చిన బిజెపి మహిళా మోర్చ పట్టణ మాజీ అధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవిని శని వారం పోలీసులు బలవంతంగా జీపులో ఎక్కించి ఆమెను ఇంటి వద్ద దించి పోలీసుల్ని కాపలా పెట్టి హౌస్ అరెస్ట్ చేశా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు దండ వేసేందుకు పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. రూరల్ సిఐ, ఎస్ఐలు అడ్డగించి జీపులో ఇంటికి తీసుకొచ్చారన్నారు. మ హిళా కానిస్టేబల్‌ని కాపలా పెట్టారన్నారు. కావలి నియోజకవర్గంలో దళితులపై జరుగుతున్న దాడుల కు, అన్యాయాలకు, అరాచకాలపై ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎటువంటి చర్యలు చేపట్టకుండా చోద్యం చూడ టాన్ని నిరసిస్తున్నామన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ యాదవ్, బిజెపి నేతలు, కార్యకర్తల్ని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులకు రక్షణ కరవైందన్నారు. ఈ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు గట్టిగా బుద్ధిచెబుతారన్నారు.

## అల్లూరులో యోగా శిక్షణ



**అల్లూరు, జనవరి 28 ప్రభాతవార్త** అల్లూరు రామకృష్ణ కళాశాల మైదానంలో కెఎస్ఆర్ వారి వేదిక వద్ద శనివారం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు కొప్పు శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు రథసప్తమి సందర్భంగా 111 సార్లు సూర్య నమస్కారాలు చేసి సూర్యభగవానుని ఆశీసులు పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, బ్రహ్మానందం, కమలాకర్, కత్తుల శ్రీకాంత్, యోగా సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న ప్రెస్‌క్లబ్‌లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**నెల్లూరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని ఎస్2 సినీ కాంప్లెక్స్ రోడ్ ప్రాంతంలో ఉన్న దీక్ష హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో ఈ నెల 31న మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించబ డుతుందని దీక్ష హాస్పిటల్ వైద్య బృందం పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యమే మహాభాగ్యంగా ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపులో కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు, లాప్రోస్కోపిక్ సర్జన్ అండ్ ఇన్ఫత్ రెడ్డి స్పెషలిస్ట్ డాక్టర్ హారిక బీమా మరియు ఎముకలు మరల శాస్త్ర శిక్ష వైద్య నిపుణులు డాక్టర్ అన్వేష్ గట్టు, లేజర్ ఎండోస్కోపిక్ లాప్రోస్కోపిక్ శాసనసభ్యులు డాక్టర్ జి.గోకుల్ నజికేత్, మెదడు ఎన్ని ముఖ నరాల సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ పి.హరితకుమారి తదితరులు పాల్గొని సంబంధిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్‌తో పాటు దీక్ష హాస్పిటల్ వైద్య బృందం హారిక బీమా, డాక్టర్ అన్వేష్ గట్టు, డాక్టర్ గోకుల్ నసికేత్, డాక్టర్ పి.హరితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెగా జాబ్ మేళా

**వలేటివారిపాలెం జనవరి 28, ప్రభాతవార్త** నేడే అనగా ఈ నెల 29వ తేదీ ఆదివారం కందుకూరు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక జెడ్పీటీసీ సలహాదారు మరియు వైసీపీ సీనియర్ నేత ఇంటూరి హరి బాబు తెలిపారు.కందుకూరు టీఆర్‌ఆర్ గవర్నమెంటు కళాశాల ఆవరణలో స్థానిక శాసనసభ్యులు ఎం.మ హీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత బారీగా పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో 20కిపైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు హరిబాబు తెలిపారు.

## టిడిపి హయాంలో ముస్లింలకు తగిన ప్రాధాన్యత!



**కందుకూరు,జనవరి28,ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లిం మైనారిటీలకు తగిన ప్రాధాన్యత ఉందని నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మైనారిటీలకు రక్షణ తెలుగుదేశం హయాంలోనే అని చెప్పారు.శనివారం కందుకూరు పట్టణంలోని 6వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అధిక సంఖ్యలోముస్లింలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏ మైనారిటీ వర్గానికీ మేలే జరగలేదన్నారు.చంద్రబాబు హయాంలో సబ్సీడీ రుణాలు అందించడంతో పాటు చంద్రన్న తోఫా,విదేశీ విద్య,దుల్హన్ లాంటి పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు.ఇప్పుడు ఏకంగా మైనారిటీ కుటుంబాలు హత్యకావించబడ్డారని అనేక సంఘటనలు ఈ మూడేళ్లలో చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు.వందలాది కుటుంబాలుప్రాణభయంతో ఊళ్లు విడిచిపెట్టి వెళ్లిపోయిన సంఘటనలు ప్రతిరోజూ పత్రికల్లో చూస్తున్నామన్నారు.వారి ఓట్లతోఅధికారంలోకి వచ్చిన వైసీపీ నేతలు ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని మర్చిపోయారని గుర్తుచేశారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినాలోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని చెప్పారు.6వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.మాజీ శాసనస భ్యుడు దివి శివరాంతోపాటు ఆ పార్టీ పట్టణ నాయకులు దామా మల్లేశ్వరరావు,అహ్మ ద్‌బాషా,పలువురు ముస్లిం నాయకులు హాజరైయ్యారు.

# బృందావనంలో హోరెత్తిన రథసప్తమి వేడుకలు





**కావలి, జనవరి 28 ప్రభాతవార్త** కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీ ఆవరణలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు శనివారం హోరెత్తాయి. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ వాహనాలలో కాలనీ పురవీధిలో శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రత్యేక పూల అలంకారాల మ ధ్య భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి వాహన సేవకు ముందు మహిళల వినూత్న కోలాట నృత్యాలు అంబరాన్నంటాయి. తిరుమలలో రథసప్తమి వేడుకలు ఎలా జరుపుతారో అదే పద్ధతిలో కావలి బృందావనంలో నిర్వహించడం ప్రత్యేకతను సంత రించుకుంది.ప్రతి వాహన సేవకు ప్రత్యేక పూల అ లంకారం భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. వెంకట ేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక అలంకారాలు అందరిని ఆకర్షించాయి. గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగింది. కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక కమిటీ ఛైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కాలనీ బాధ్యులు గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), రాజా రమణయ్య, అమరా నాగే శ్వరరావు, బచ్చు ఏడుకొండలు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, తదితరులు భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేసి సౌకర్యాలు కల్పించారు.

**టిడిపి నేత మాలేపాటికి భారీ స్వాగతం...** టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు టిడిపి నేతలతో బృందావనంలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని రథసప్తమి వేడుకలలో పాల్గొన్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ బాధ్యులు మాలేపాటికి అపూర్వస్వాగతం పలి కారు. ఆయనను దుశ్శాలువతో సత్కరించి పండి తుల ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చా రు. ఆయన వెంట మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, తదితరులు పాల్గొన్నా రు.బృం దావనం హౌసింగ్ కాలనీలో భక్తులకు భోజన ప్రసాదాల కార్యక్రమాల్ని ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపధ్యాయుడు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి పర్యవేక్షించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

## జలజీవన్ మిషన్ పనులు వేగవంతం కావాలి



కోవూరు,జనవరి 28ప్రభాతవార్త : కోవూరు సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. కోవూరులోని డీఈ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతున్న ఈ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు సకాలంలో పూర్తయ్యేలా సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రజలు కూడా ఈ పథకం కింద చేపట్టే పనులను గురించి అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు ఉన్నారు.

## ఆలయభూములపై అవగాహన

చేజర్ల,జనవరి 28 ప్రభాతవార్త మండలంలోని రెడ్డివారి కండ్రిగ గ్రామం ఎన్నో సంవత్సరాలుగా ఆ లయ భూములలో వుంది. అయితే గత కొన్ని సం వత్సరాలుగా గ్రామస్తులు పట్టాలు ఇవ్వాలంటూ కోరుతున్న నేపథ్యంలో శనివారం గ్రామంలో అవగా హనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. చేజర్ల తహ శిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం, కోందడరామస్వామిఆలయానికి సంబందించి న సుమారు 675 ఎకరాల భూమిని రెడ్డి వారి కండ్రిగ గ్రామస్తులు కొన్ని ఎళ్ళుగా సాగు చేసుకుం టూఅక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూములు ఆలయ భూములు అని వీటిని ఖాళీ చే యాలని ఆలయ పాలకవర్గం నోటీసులు జారీ చే సింది. ప్రతి సారి ఎన్నికల సమయంలో నాయకులు మాత్రం ఈ భూములు సాగుదారులకుఇప్పి స్తాము,మా పార్టీకి ఓట్లు వేయండంటూ ప్రచారం చేసుకుంటున్నారే తప్ప భూములకు సంబందించి ఎలాంటీయాజమాన్య హక్కులు కల్పించలేదు. శని వారం తహశిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ, కోదండారా మస్వామి ఆలయ ఛైర్మన్‌దోడ్ల మురళీ కృష్ణ, సర్వే యర్ డిటి మొలతాటీ గిరీష్‌లు గ్రామంలో అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి సం బందించిన వివాదం న్యాయస్ధానంలో నడు స్తుం దని, ప్రభుత్వం దృష్టిలో కూడా వుందని, కోర్టు ఉత్త ర్వులు వెలువడినఅనంతరం ప్రభుత్వ ఆదేశాల మేం కు న్యాయం చేయడం జరుగుతుందని అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## మంచి వైద్యం అందించడమే ధ్యేయం



నెల్లూరు జనవరి 28, ప్రభాతవార్త-వైద్యం ఆరో గ్యశ్రీకి అర్హులైన రోగులందరికీ ఉచితంగా మంచి వైద్యాన్ని అందించేడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచే స్తోందని ప్రత్యేక ఆరోగ్యశ్రీ అధికారి డాక్టర్ అశో క్‌బాబు పేర్కొన్నారు. శనివారం నగరంలోనే కాక పలు ఆసుపత్రుల్లో అశోక్‌బాబు ఆకస్మిక తనిఖీలు ని ర్వహించారు. సాయంత్రం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన విలే ఖరుల సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ అధి కారిగా తాను ప్రజలకు మెరుగైన వైద్యలను అంది స్తానన్నారు. తనను ఆరోగ్యశ్రీ అధికారిగా తనను నియమించినందుకు జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. గత ప్రభుత్వంలో ఒక 1097 రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తించేదని, నేటి ప్రభుత్వం 3225 రోగాలకు ఆరోగ్యశ్రీన వర్తింపచేశారని వెల్లడించారు. దాదాపుగా ఒక వ్యక్తి కావలసిన అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ విష యాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తన పరిశీలనలో కొ న్ని ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు లేవన్నారు. సంబంధిత వైద్యులు లేరని, అతి తక్కువ సిబ్బంది తో ఆసుపత్రులు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ వార్డుల్లో పురుషులు, మహిళలకు వార్డు లుండాలన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో ఈహెచ్‌ఎస్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యశ్రీ రోగులకు చివరి ప్రాధాన్యత ఇవ్వడం దారుణమన్నారు. కొన్ని ఎక్స్ పైరీ మందులను ఫార్మసీల్లో ఉంచడాన్ని తాను గమ నించానన్నారు. అత్యంత బాధకరమైన విషయం ఏంటంటే ఆరోగ్యశ్రీ వార్డుల్లోని మరుగుదొడ్లలో శుభ్రత పూర్తిగా కరువైందన్నారు. కొన్ని రకాల పరీక్షలు మన ఆసుపత్రిలో లేకపోవడంతో పేదలను ఇక్కడ వైద్యులకు అనుకూలమైన ప్రైవేటు ల్యాబ్‌లకు పరీక్షలకు పంపడం గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో వారికి అదనపు భారం పడుతుందన్నారు. ఒక ఆసుపత్రిలో వైద్యుడు తన పూర్తి క్వా లిఫికేషన్ చెప్పలేకపోవడం జరిగిందన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో మెడికల్ పదార్థాలను పడవేయటానికి సంబంధిత పెట్టెలు అందుబాటులో ఉండాలన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో రోగి సహాయకులకు నిరీక్షణ గదులు లేవన్నారు. చివరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ సేవలన్నీ ప్రజలందరికీ అందు బాటులో ఉండాలన్నారు. సరైన మౌళిక సదుపాయాలు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మేనేజర్ వెంకటమురళి, ప్రొఫెసర్ దారా.విక్రమ్, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింహపురి వీధుల్లో వైభవంగా శ్రీశ్రీ గౌర-నితాయ్ రధయాత్ర





**నెల్లూరు,జనవరి28 ప్రభాతవార్త-విద్య** శనివారం సింహపురి పుర వీధుల్లో శ్రీశ్రీ గౌర-నితాయ్ రథ యాత్రను భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తజనుల జేజే ధ్వనులతో, మేళాలు, తాళాలు, మంగళవాయిధ్యాలు, రంగవల్లులతో సింహపురి పం డుగ వాతావారణాన్నిసంతరించుకుంది. నగరం లోని స్ధానిక సంతపేట నాలుగుకాళ్ల పండపం వద్దం నుండి ప్రారంభమైన ఈ యాత్ర ఏసీబోమ్మ సెంటర్, ట్రంకురోడ్డు, విఆర్‌సి, ముత్తుకూరుగేట్, మిని బైపాస్, అనమయ్య సర్కిల్, మీదుగా పివిఆర్ కళ్యా ణ మండపం వరకు సాగింది.ఈ ఆయాత్రలో జగన్నాద్-బలదేవ్-సుభద్రా శృగాంర దర్శనంతో భక్తు లు తరించారు. అనంతరం 56 రకాల వంటకాలతో చ్ఛపన్ బోగ్ నివేదన, హరతి కీర్తన, దీప హారతులను చేపట్టారు. ఈ రధయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదలుతీసుకుని తరిం చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ హరిత, పాల్గొని దైవతా మూర్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నిర్వాహకులు రేవతి రమణదాస్, శ్రీనివాసశ్యాందాస్, జైగోపీనాద్ దాస్, వేణుదారి దాస్, జి.కీర్తిరాజ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో సిబ్బంది గైర్హుహాజరుపై ప్రజలు ఆందోళన



**ఉదయగిరి జనవరి 28 ప్రభాతవార్త** ఉద య గిరిమం డలంలోని కొండాయపాళెం సచివా లయంలో సిబ్బం ది గైరు హాజరుపై ప్రజలు ఆందోళన వ్యక్త పర చారు.ఈ సందర్భంగా కొం తమంది స్ధానికులు సచి వాలయానికి వెళ్లగా అక్కడ డిజిటల్ అసిస్టెంట్ మా దవి ఉండగా ఆమెను మిగితా సిబ్బంది రాలేదా అని అడగగా 11 గంటల సమయంలో టిఫిన్ చేయడానికి వెళ్లారు అని చెప్పడంతో మీరు ఎవ్వరు ! అని అడగగా స్ధానికులమని సచివాల యం పనిమీద వచ్చామని మీరు డ్రస్సు కోడ లేకుండా ఎందుకు ఉన్నారు.అని అడిగితే తలనొప్పిగా ఉంది డ్రస్సు బీరువాలో ఉంది. తీరకచూసుకొని వేసుకుంటాను అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు.ఈ సచివాలయం విషయమై అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సిబ్బంది పనితీరులో ఏలాంటి మార్పు లేదని స్ధానికులు ఆవేదన వ్యక్త పరచారు.

## మాలకొండ ఆదాయం రూ.10.67లక్షలు



**వలేటివారిపాలెం జనవరి 28, ప్రభాతవార్త** మండ లంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనర సింహస్వామివారిని శనివారం నెల్లూరు జిల్లా ఎస్పీ సిహెచ్ విజయరావుతోపాటు పలువురు భక్తులు దర్శించు కున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ శంకర్ భక్తులకు తీర్ద ప్రసాదాలు అ ందచేశారు త ద్వారా సా ్వమివారికి రూ.7,53,627ల మేర ఆదాయం సమకూరింది. భక్తుల సందర్శనతో స్వా మివారికి అష్టోత్తర పూజల వలన రూ.5,800 లు ,కుంకుమార్చన పూజల ద్వారా రూ.24,040లు, వివాహాల నిర్వహణ వలన రూ.7,000 లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.51,275,వాహనపూజల వలన రూ.3,7600లు, ప్రత్యేకదర్శనం రూ.2,76,500లు, స్ధలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,000లు,రూముల అద్దెలు రూ.32,380లు,కవర్లు అమ్మకం వలన రూ.8,400లు,అన్నదానం నిమిత్తం రూ.4,50,031లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,64,115లు విరాళాలు 43,100లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఎస్పీ విజయరావును ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు, కందుకూరు డీఎస్పీ కె.శ్రీనివాసులు, గుడ్లూరు సీఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్సై సుదర్శన్ తదితరులు ఘనంగా స్వాగతించారు. తెలిపారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రీ పంపిణీ



చేజర్ల,జనవరి 28 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని ఏటూరు ప్రాధమిక పాఠశాల మెయిన్,హరిజనవాడ, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్దులకుఆదే గ్రామానికి చెందిన సోమవరపు విఠల్ రెడ్డి శనివారం విద్యాసామగ్రీ ఆందజేశారు. విఠల్ రెడ్డి తండ్రి సోమవరపు జయరామి రెడ్డి పందరి భజన గురువుగా ఈ ప్రాంతానికి సుపరి చితులు. ఆయన తండ్రి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగానెల్లూరు ఆర్టీసి 1 డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న విఠల్ రెడ్డి పలకలు, బలపాలు, పెన్నులు,ప్యాడ్‌లు విద్యార్దులకుఆందజేయడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ప్లేట్లు,గ్లాసులు బహుకరించారు. తన తండ్రి జ్ఞాపకార్ధంప్రతి ఏటా పాఠశాల విద్యార్దులకు అవసరమయిన విద్యాసామగ్రీని ఆంజేస్తామని విఠల్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి సినియర్ నాయకులు ఉగ్గుమూడి రఘు రామి రెడ్డి, ఉపా ధ్యాయులు సి. కామే శ్వరీ, సిహెచ్ మా ధవి, వి.వి రత్నం,అంగన్‌వాడీ కార్యకర్త కామేశ్వరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**నెల్లూరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని ఉచిత హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించి వారి అంగీకారంతో పరీక్షలు చేస్తున్నామని నిర్వాహకులు స్పష్టం చేశారు. శనివారం మొత్తం 72 మందికి పరీక్షలు చేసి వారి స్థితిని తెలిపామన్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి హెచ్ఐవి, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించామన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మరొకరికి వీటిపై అవగాహన కల్పించాలని కోరారు. అక్రమ లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌జెండర్, సీబీవో అధ్యక్షులు అలేఖ్యమ్మ, చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ జి.శుభకిరణ్, ఎంఅండ్ఇడి జీవన్, ఏఎన్ఎం అనురాధ, అవుట్‌రీచ్ వర్కర్స్ ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన అపస్మానాయకులు



**బుచ్చి జనవరి 28 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని అపస్మా నాయకులు ఘనంగా సన్మానించారు.74 వ గణతంత్ర వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులు చక్రదర్‌బాబు చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అపస్మానాయకులుఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అపస్మా అద్యక్షులు నేలనూతల,టౌన్‌అద్యక్షులుఅయబ్‌ఖాన్, మస్తాన్‌సాహెబ్, రామసుబ్బారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, మారెళ్ల శ్రీనివాసులు,చిట్టిబాబు తదితరులు పాల్గోన్నారు.

## చలంచర్ల పంచాయతీలో టిడిపికి తిరుగులేదు



**కావలి రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ పంచాయతీలో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విధంగా వుంటుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. చలంచర్ల గ్రామ పంచాయతీలో శనివారం మాలేపాటి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో మాలేపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించి కరప్రతాలు పంపిణీ చేశారు. పంచాయతీలోని సమస్యలు ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గ ప్రజలకు చేసిందేమి లేదని దుయ్యబట్టారు. త్వరలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుర్రం సునీల్, మాజీ సర్పంచ్ చాగంటి వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రం హరికృష్ణ, సౌభాగ్యమ్మ, పేపాల భాస్కర్‌నాయుడు, గంటా మల్లికార్జున, గుర్రం మానస, రత్నంరాజు, చిమ్మిలి మార్కండేయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగ రధసప్తమి వేడుకలు



**జలదంకి, జనవరి28, ప్రభాతవార్త:** రధసప్తమి వేడుకలు జలదంకిలో వైభవంగా నిర్వహించారు.స్తానిక చెన్నవేశవస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసినవేళ స్వామివారిని ప్రత్యేకలంకరణతో రధంపైవుంచారు.గోవిందనామ స్మరణతో ఆప్రాంతం మారుమ్రోగగ ఏడు ప్రాకార ప్రదర్శనలు చేశారు.అలాగే ఏడు సహస్రనామార్చనలు ఆలయ పూజారి బుజ్జయ్య పంతులు ఆద్వర్యంలో జరిపారు.తీర్ద ప్రసాదాలు అందజేశారు.స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించారు.ప్రతిఏడాది మాదిరి ఈవేడుకలు అందరి సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహించారు.ఉదయం నుంచే ప్రారంభమైన వేడుకలలో ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఆలయ ఉత్సవకమిటి చైర్మన్ బచ్చు అనిల్‌కుమార్,కమతం కోటేశ్వరరావు,వాకా మహదేవరెడ్డి తదితరులు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి అందరి ప్రశంశలందుకున్నారు.

## వై ఎస్ ఆర్ విగ్రహ ప్రతిష్టకు స్థల పరిశీలన

**రాపూరు, జనవరి 28ప్రభాతవార్త:** జాతీయ రహదారి 565 నిర్మాణంలో బాగంగా రాపూరులో బస్టాండ్ ఎదుట తోలగించిన దివంగత ముఖ్యమంత్రిడాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేసేందుకు శనివారం వైసిపి నాయకులు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా గ్రంధాలయం ముందు బాగాన వైఎస్ఆర్ విగ్రహ ప్రతిష్ట చేస్తే బావుంటుందని నాయకులు అభిప్రాయాన్నివ్యక్తం చేశారు. దీంతో ఈ ప్రాంతంలోనే త్వరలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాపకన్ను రాజశేఖర్ రెడ్డి, మండల జెఎస్‌సి కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, పెద్ద ఎత్తున వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## మట్టి ట్రాక్టర్లపై ఎస్సై దాడులు- 4 ట్రాక్టర్లు సీజ్



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంతం నుంచి శనివారం తెల్లవారుజామున నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లపై కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా 4 ట్రాక్టర్లు సీజ్ చేసి కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం, వేగూరు, మోడేగుంట, తదితర గ్రామాల్లో ఉన్న గ్రామ సచివాలయలను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మోడేగుంట, చెర్లోపాలెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, హేమలతలకు పలు సూచనలు చేశారు.

## ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్‌రావు



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నిర్మాణం అవుతున్న ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్ ఆదేశించారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు క్యూరింగ్ కూడా సక్రమంగా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచనలిచ్చారు. దీంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించడమే కాకుండా సకాలంలో పనులు పూర్తికావాలన్నారు. ఈ పరిశీలనలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్ తదితరులు ఉన్నారు.

## పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నేతలు

**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు విన్నకోట వెంకటరావు శనివారం ఆకస్మికంగా మృతిచెందారు. ఈ మేరకు ఆయన మృతదేహాన్ని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు పి. సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఆంజనేయరెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్యలు సందర్శించిన పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఈద్గా కమిటీకి భాద్యతలు అప్పగింత



**రాపూరు, జనవరి 28ప్రభాతవార్త:** రాపూరు మేజర్ పంచాయితీలోని షాది మంజిల్ నందు శనివారం ఈద్గా కమిటీకి భాద్యతలను నెల్లూరువక్‌బోర్డు ఇనస్పెక్టర్ అహ్మద్ గారు అప్ప చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఈద్గా ఆధ్యక్షుడు బాబుకు ఈద్గా అభివృద్ధిపైపలు సూచనలు చెశారు. రాబోయే రోజులలో ఈద్గాను అభివృద్ధి చేయాలని, రంజాన్ నాటికి అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అలాగే షాధి మందిల్ అభివృద్ధిపై షాధిమంజిల్ చైర్మన్ గౌస్‌ఫీర్‌తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగాషాధిమంజిల్‌లో చేయవలసిన అభివృద్ధి పనులపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ, షాధి మంజిల్ కమిటీ సభ్యులతో పాటు మైనారిటీ నాయకులు సయ్యద్,అబ్దుల్ ఘని తదితరులున్నారు. అనంతరం వక్‌బోర్డు ఇనస్పెక్టర్ బోర్డు ఏర్పాటుకు సంబందించిన నియామక పత్రాలను తహశిల్దార్‌కు ఆందజేశారు.

## పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేస్తే కేసులు నమోదు



**రాపూరు, జనవరి 28 ప్రభాతవార్త:** ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేసే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని నెల్లూరుమోటర్ వెహికల్ ఇనస్పెక్టర్ పూర్ణ చంద్ర రావు తెలిపారు. శనివారం ఆయన రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ అనీల్‌కుమార్‌తో కలసి ఆటోలపై స్పెషల్ డ్రైవ్‌ను రాపూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిమితికి మించిప్రయాణికులను రవాణా చేస్తున్న వాహానాలతో పాటు, సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి కేసులు నమోదుచేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వారి వాహానాలకు సంబందించిన అన్ని పత్రాలు సరిగ్గా వుండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువరు ఆర్టీసి సిబ్బంది వున్నారు.

## ఇంటర్ నేషనల్ అబ్దుల్ కలాం అవార్డు అందుకున్నా ఘంటా



**బుచ్చి జనవరి 28 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరానికి చెందిన ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర అద వ్యక్షులు గంటా నరసింహులు ఇంటర్‌నేషనల్ అబ్దుల్ కలాం అవార్డు అందుకున్నారు. చేయూత సోషల్ సర్వీస్ జాతీయ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వైఎస్ చిన్నారావు ఆద్వర్యంలో రాజమండ్రిలోని ఆనం రోటరీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రుడా చైర్మన్ షర్మిలారెడ్డి పురస్కారాలు ప్రధానం చేశారు. ఆర్టిస్టి అసోసియేషన్ ఉపాధ్యాక్షులు జయరాం, రాష్ట్ర మూవీ ఆర్టిస్టి అసోసియేషన్ కోశాధికారి కళాంజలి ఆర్కెస్ట్రా ఈవెంట్స్ అధినేత పూర్తి వెంకటరామిరెడ్డి ,అభివృద్ధి అద్యయన సంస్థ ఆర్గనైజేషన్ సెక్రటరీ వాణి ప్రదీప్ శీలములు గంటాను సత్కరించి మెమోంటో సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా గంటా నరసింహులు మాట్లాడుతు ఇలాంటి సన్మానాలు,సత్కరాలు సమాజంలో మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు.

## తోటపల్లి గూడూరులో వైఎస్ఆర్ పొలంబడి

**తోటపల్లిగూడూరు, జనవరి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తోటపల్లి గూడూరు బిట్ వన్ నందు శనివారం వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం జరిగింది. సామూహిక ఎలుకల నిర్మూలన గురించి ఈ కార్యక్రమంలో వివరించారు. సామూహికంగా రైతులంతా ఎలుకల నిర్మూలనకు బ్రోమోడయోలిన్ మందును ఎరగా పెట్టి ఎలుకలను పంట పొలాలు దెబ్బ తినకుండా నిర్మూలించవచ్చునని బ్రోమోడయోలిన్ మందు బూడిద వర్ణంలో ఉంటుందని బ్రోమోడయోలిన్ విషపు ఎరను పదిహేను గ్రాముల చొప్పున 960 గ్రాముల నూకలు, ఇరవై మిల్లీ గ్రాము శెనగ నూనె, 20 గ్రాముల మందు కలిపితే ఒక కేజీ మందు తయారవుతుందని ఒక్కొక్క బొరియలో పది గ్రాములు మందును మిఠాయి పొట్లంలా కట్టి ఉంచాలని వరి పైరు చిరు పొట్ట దశలోకి రాకముందే పది రోజుల వ్యవధిలో రెండు, మూడు సార్లు వాడాలని ఎందుకంటే చిరు పొట్ట దశలోకి వచ్చిన పంటను కొరికి రుచి చూస్తే ఇక ఎలాంటి ఎరలను కనీసం రుచి కూడా చూడదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజ్‌కుమార్, గీతాకుమారి, వినీల్, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి




**వింజమూరు జనవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యార్థి దశ నుండి లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని కలిగిరి సిఐ ఎస్ సాంబశివరావు పేర్కున్నారు.శనివారం వింజమూరులోని శ్రీనేతాజి వికాస్ పాఠశాల కరస్పాండెంట్ కె.వి రత్నం అద్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు సి.ఐ ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు విద్యార్థి దశ నుండే ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండి ఉత్తమ క్రమశిక్షణ అలవరచుకొని సన్మార్గంలో నడుస్తు ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. లక్ష్యసాదన సాధించాలంటే కృషి,పట్టుదల,ఏకగ్రాత అవసరమన్నారు.ఈ మూడు లక్షణాలు ఉన్న విద్యార్థి ఉన్నత శిఖరాలు అందుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా పై చదువులు చదివేందుకు ఉత్తమ విద్యా సంస్థలను ఎంచుకోవాలన్నారు. గత కాలంలో మన దేశంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నలంద తక్షశిల అనే విశ్వవిద్యాలయం ఉన్నాయని అన్నారు.వాటిల్లో చదివేందుకు ప్రపంచలోనే అన్ని దేశాల నుండి విద్యార్థులు వచ్చే వారని అలాంటి ఖ్యాతిని నేతాజి వికాస్ స్కూల్ విద్యార్థులు తీసుకొని రావాలన్నారు.నేతాజి వికాస్ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశలు నెరవేర్చాలని అన్నారు.ఈకార్యక్రమంలో రిటైడ్ డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ మాశిలామణి,ఎస్ఐ జంపాని కుమార్, డైరక్టర్ ఎన్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఎ గురుస్వామి, ఇతర ఉపాధ్యాయ బృందం,బోదనేతర సిబ్బంది, విద్యార్ధిని విద్యార్థులు ,తల్లిదండ్రుల పాల్గోన్నారు.

## మృతిచెందిన టిడిపి నేతలకు సంతాపం



**ఉలవపాడు, జనవరి28, ప్రభాతవార్త:** కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఆ పార్టీ నేతలు మృతిచెందారని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు. ఉలవపాడుకు చెందిన ఆ పార్టీకి చెందిన దగ్గుమాటిదయాకర్‌రెడ్డి చనిపోయారు.ఇంటూరి నాగేశ్వరరావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళార్పించారు.అలాగే గుడ్లూరు మండలం దారకానిపాడులో సోమినేని రమేష్ మృతదేహానికిపూలమాలలు వేసి నివాళ్ళార్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉలవపాడు,గుడ్లూరు మండలాల తెలుగుదేశం నేతలు హాజరైయ్యారు.

## దళిత కుటుంబాల్ని పరామర్శించేందుకు వెళ్లిన బిజెపి నేతల అరెస్ట్



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త:** వైసిపి నేతల దాడులకు గురైన దళిత బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన బిజెపి నేతల్ని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ దుయ్యబట్టారు. బిజెపి నేతలు తలపెట్టిన దళిత భరోసా పాదయాత్రను పోలీసులు భగ్నం చేసి నేతల్ని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, సహచర నేతల్ని, కార్యకర్తల్ని అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం పట్ల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. బ్రిటీష్ కాలం నాటి కాలం చెల్లిన జీవోను వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చి బిజెపి చేపట్టిన దళిత భరోసా పాదయాత్రను అడ్డుకోవడం దారుణమన్నారు. బాధిత దళిత కుటుంబాలను పరామర్శించే కార్యక్రమాన్ని అడ్డుకోవడం చూస్తే రాష్ట్రంలో పోలీసుల నిరంకుశ వైఖరికి అద్దంపడుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్‌తో పాటు బిజెపి నేతల్ని, కార్యకర్తల్ని బేషరతుగా విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జలదంకి ఎంపిటిసి కుట్టుబోయిన మాధవరావుయాదవ్, నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట బిజెపి అధ్యక్షులు ఆదినారాయణ, నెల్లూరు జిల్లా యువమోర్చ నాయకులు పొట్టి శివశంకర్, కె.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవగాహన




**కోవూరు జనవరి 29 ప్రభాతవార్త:** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా పోలీసులు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి సంబంధించిన పలు విషయాలపై కూడా వారివారి సచివాలయం పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ నరహరి తెలిపారు. కోవూరులోని సెబ్ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా పోలీసులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏ ప్రాంతంలోనైనా మద్యం అక్రమ నిలువలు ఉండడం,జూదం,కోడపందెలు వంటివి ఆడడం నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా ఇసుక రవాణా చేయడం వంటి అసాంఘిక కార్యక్రమాలు ఉన్నట్లు అయితే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ప్రభుత్వం మీకిచ్చిన బాద్యతలను స క్రమంగా నిర్వహించి మరింత పేరుతేవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్ఇబి ఎస్ఐలు శ్రీదర్, శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

## భరోసా పాదయాత్రను అడ్డుకోవడం దారుణం

**వింజమూరు జనవరి 28 ప్రభాతవార్త** కావలి మండలం ముసునూరు నుండి బిజెపి ఆద్వర్యంలో చేపట్టిన దళిత భరోసా పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడం దారుణమని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి వెంకటరంగారావు ఖండించారు. ముసునూరులో దళిత భరోసా పాదయాత్రను రాష్ట్ర ఉపాధ్యాక్షులు చంద్రమౌళి జిల్లా అద్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ ఆద్వర్యంలో చేపట్టిన భరోసాయాత్రను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొద్ది సమయంలోనే పోలీసులు అదుపులోకి తీసుకొని మద్యహ్నం వరకు వారి ఆదీనంలో ఉంచుకొని వదిలి వేయడం దారుణమని అనా న్నరు.రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు హత్యాచారాలు తెలుసుకునేందుకు బిజెపి దళిత భరోసా పాదయాత్ర శాంతియుతంగా చేపట్టాలని ప్రారంభిస్తే పాదయాత్రను అడ్డుకోవడం అ ప్రజాస్వామ్యకమని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్దతిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## వైభవంగా 811వ గంధమహోత్సవం



బుచ్చి జనవరి 29 ప్రభాతవార్తబుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజానగర్‌లోని ఆస్తానయో ఖాదరియా వద్ద అత్యంత హజరత్ ఖాజా గరీబునవాజ్ వారి 811 వగంధమహోత్సవం నిర్వహించారు.అత్యంత సుందరంగా అలంకరించిన గుమ్మటంతో గంధమహోత్సవం మేళతాళామద్య సాగింది. పీఠాదిపతి అయిన ఖాజా అబుల్



ఇర్ఫాన్‌షామహమ్మద్ అబ్దుల్ అజీజ్ నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఖాజనగర్‌లో స్థాపించబడివున్న " ఆస్తానయోచిష్తియా" లో సమర్పించడమైనది.గందోత్సవంలో భక్తులు, సుప్రసిద్ద సూఫీ గురువులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు సహపంక్తి బోజనం ఏర్పాటు చేశారు.

## కోవూరు నియోజకవర్గ వైసిపి యువజన విభాగం ఏకగ్రీవం



**కోవూరు జనవరి 29 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం కమీటి ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మొత్తం ఈ కమీటిలో 17 మంది ఉంటారని వారంతా రానున్న ఎన్నికలలో యువకులలో అవగాహన పెంచి ఓటు హక్కు సద్విని యోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అ న్నారు. ఈ కమీటిలో నల్లపరరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి,బెజవాడ వంశీ కృష్ణారెడ్డి,దొడ్డంరెడ్డి సుజిత్‌రెడ్డి, పచ్చిపాల మన్‌మోహన్‌రెడ్డి, మావూ దూరు అభినయ్‌రెడ్డి,చీర్లప్రసాద్‌యాదవ్,షేక్ చిన న అల్లాబక్ష, దేవిరెడ్డి సాయి కోదండరామిరెడ్డి,కాటంరెడ్డి దినేష్‌రెడ్డి,అత్తిపల్లి అనూ ప్‌రెడ్డి,గొల్లపల్లి అవినాష్,కొండా శ్రీనివాసులరెడ్డి,కైలాసం శ్రీనివాస్,షేక్ అహ్మద్,శశిదర్‌రెడ్డి,మహిధర్‌రెడ్డి, కైలాసం శ్రీనివాసులను నియమించినట్లు ఆయన తెలిపారు.

## జంతు సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**కోవూరు జనవరి 29 ప్రభాతవార్త** మూగ జీవాలపట్ల తమ వంతు జాలి చూపడమే కాకుండా వాని సంక్షేమా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నోడల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజు పిలుపునిచ్చారు. కోవూరులో పౌండేషన్ ఫర్ ఎనిమల్ పశుసంవర్ధశాఖ నిర్వహించిన జంతు సంక్షేమ పక్షత్సవాల కార్యక్రమాలలో ఆది వారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రతి సంవత్సరం జనవరి 14 నుండి 30 వ తేది వరకు ఈ జంతు సంక్షేమ పక్షోత్సవాలను నిర్వహిస్తునే ఉన్నామని అన్నారు. మూగ జీవాలను హింసకు గురి చేస్తే శిక్షలు కూడా తప్పవని ఈ సందర్బంగా ఆయన తెలిపారు.ప్రభుత్వం జంతు హింస వీడమని 1960 సంవత్సరంలోనే ప్రత్యేక చట్టాలు కూడా చేయడం జరిగిందని అన్నారు.కుక్కలను పశువులను రోడ్లపై వదలరాదని,గాయపడిన వాటిని మానవత్వంతో వైద్యశాలకు తీసుకొని వెళ్లాలని సూచించారు.వన్యప్రాణులు పశువులు,జంతువులపై కఠినంగా ప్రవర్తిస్తే శిక్షలు తప్పవని ఆయన పేర్కొన్నారు. విద్యార్దులు,స్వచ ్ఛంద సం స్థలు జంతు సంక్షేమానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పశుసంవర్దకశాఖ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ మాలకొండయ్య, క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు జి.వి లక్ష్మీ,ఎంపిడిఒ శ్రీహరి, పౌండేషన్ ఫర్ ఎనిమల్ సంస్ధ నిర్మాహకురాలు ఉమాదేవి,ఎపియు డబ్యూజె రాష్ట్ర కార్యదర్శి జ యప్రకాష్ పలుసూచనలు చేశారు.ఈ సందర్బంగా వీదికుక్కలను గుర్తించి వాటికి యాంటి ర్యాబిస్ ఇంజక్షన్లు చేపట్టారు.ఈకార్యక్రమంలో వెంకటలక్ష్మీ,లలితా,లక్ష్మీ,విశ్వేశ్వరప్రసాద్‌లున్నారు.

## ఎబిసిడబ్ల్యూ శ్రీదేవికి ఘన సన్మానం



**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బిసి బాలికల హాస్టల్‌లో ఎబిసి డబ్ల్యూ శ్రీదేవిని ఘనంగా సన్మానించారు.గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని ఆమె అవార్డు అందుకున్న సందర్బంగా సంక్షే మా ధికారిణి లక్ష్మీ, విద్యార్దులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు .ఈకా ర్యక్రమంలో హాస్టల్ సిబ్బంది విద్యార్దులున్నారు.

## ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలి



ఉదయగిరి జనవరి 29 ప్రభాతవార్త జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మే రకు ఉదయగిరి పోలీస్ సర్కిల్ పరిధిలోని ఉదయగిరి,దుత్తలూరు,వరికుంటపాడు, పోలీస్‌స్టేషన్లను సిఐ గిరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా రికార్డులు పరిశీలించిన ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క సిబ్బంది స్టేషన్ పరిధిలో నివాసం ఉం టు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూ చించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహారించాలని ఆయన కోరారు.రాత్రివేళలా గస్తీలు పటిష్టం చేయాలని సూచించారు. ఉదయగిరి ఎస్ఐ జి.అంకమ్మ నెల్లూరు విఆర్‌కు బదలీ అయినట్లు తెలిపారు.

## ఏ ఉద్యోగమైనా అకింత భావంతో పనిచేయాలి



కందుకూరు,జనవరి29,ప్రభాతవార్త కందుకూరులోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆది వారం మెగా జాబ్ మేళా కార్యక్రమం ప్రారంభమైంది.కందుకూరు ప్రాంతం నుంచే కాక సుదూర ప్రాంతాల నుంచి కూడా నిరుద్యోగ యువతి,యువకులు ఈకార్యక్రమానికి పెద్దఎత్తున హాజరైయ్యారు.స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈఉద్యోగ మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిం ది.అధికారులతో కలిసి ఆయన స్వయంగా ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.విద్యార్థుల బయోడెటా పత్రాలను క్షుణంగా పరిశీలించారు.ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని లాంచనంగాప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఉద్యోగ మేళాకు విచ్చేసిన వారిని ఉద్దేశించి మాట్లాడారు.ఏఉద్యోగమైనా అకింత భావంతో,సేవా దృక్పదంతో పనిచేస్తే జీవితంలో మహోన్నతంగా రాణించే అవకాశం ఉందన్నారు.ఉద్యోగం చిన్నా,పెద్ద అనే తారతమ్యం లేకుండా క్రమశిక్షణతో బాధ్యతలను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు.అలా ప్రణాళికాయూతంగా వారు పనిచేసినప్పుడే ఉద్యోగ ధర్మం సార్థకం అవుతుందని తెలియజేశారు.ఈ మేళాకుపెద్దఎత్తున నిరుద్యోగ యువతి,యువకులు హాజరు కావడం జరిగింది.చాలామందికి ఉద్యోగాలు లభించాయి.ఈకార్యక్రమంలో కందుకూరు తహశీల్దార్ సీతారామయ్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్,అద్యాపకులుహాజరైయ్యారు.

## తొక్కిసలాటలో మృతిచెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కందుకూరు, జనవరి29, ప్రభాతవార్త** గత నెల 28న కందుకూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ర్యా లీలో జరిగిన అపశృతిలో 8మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన తెలిసిందే.స్వయంగా చంద్రబాబునాయుడే బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.వారి మృతదేహాలకు నివాళ్లు అర్పించి ఖర్మ, కాం డల్లో పాల్గొన్నారు.పార్టీ తరుపున ఆయన అదేరోజు ఆర్థిక సహాయం అందజేసి వెళ్లిపో యారు.ఇది చూసిన వివిధ ప్రాంతాలకు చెందినతెలుగుదేశం నాయకులు,ఎన్ఆర్ఐలు బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చా రు.వారందరూ అటు ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌కు,మరికొందరు స్థానిక తెలుగుదేశం నేతలకు వారు ప్రకటించిన మొత్తాన్ని ఇటీవల పంపించడం జరిగింది.దీంతో ఆదివారం నెల్లూరు జిల్లా టిడిపి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు వివిధ ప్రాంతాలకు వెళ్లి మర ణించిన బాధిత కుటుంబాలకు మిగిలిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కందుకూరు మండలంలోని ఒగూ రు,కొండముదుసుపాలెం,గుడ్లూరు మండలంలోని అమ్మవారిపాలెం,గుండ్లపాలెం,ఉలవపాడు మండలంలోని ఆత మ్కూరు,ఉలవపాడుకు వెళ్లి సహాయాన్ని సంబంధిత కుటుంబసభ్యులకు అజీజ్ చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టిడిపి నేతలతో పాటు మాజీ శాసనసభ్యులు దివి శివరాం,స్థానిక టిడిపి నేతలు హాజరైయ్యారు.

## నగరంలో "కాయిన్స్ఎక్స్‌పో-2023"ను నిర్వహించటం అభినందనీయం



**నెల్లూరు,జనవరి29 ప్రభాతవార్త-విద్య** ఇప్పటికవరకూ మహా నగరాల్లో మాత్రమే నిర్వహించే కాయిన్ స ఎక్స్‌పోను సిల్వర్‌ఓక్స్ పాఠశాల నిర్వాహకులు షణు మ్కాచారి,వి.వెంకటాద్రిలు నగరంలో నిర్వహించటం అబి. నందనీయమని రెడ్‌క్రాస్ ఛైర్మన్, కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కొని యా డారు. గత రెండురోజులుగా నగరంలోని స్థానిక ముత్తుకూరురోడ్డు పార్థసారదినగర్‌లోని శ్రీ సద్గురు సిల్వ ర్ఓక్స్ పాఠశాలలో నిర్వహించిన కాయిన్స్ఎక్స్‌పో-2023 ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్ర మంలో చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నిర్వాహకులు వారి సొంతం నిధులు వినియోగించి నగరవాసులకు మరువరాని అనుభూతులను అందించారన్నారు. గతంలో చూడలేని, భవి ష్యత్‌లో తారసపడని అతి పురాతనమైన, అరుదైన నాణేలు, ఇతర దేశాల కరెన్సీనోట్లు, స్టాంపులను సంద ర్శించటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు షణ్ముకాచారి, వి.వెంకట్రాదిలు మాట్లా డుతు రెండురోజులుగా తమ పాఠశాలలో నిర్వహించిన ఈ కాయిన్స్ఎక్స్‌పో ను సుమారు 15000 మందికిపైగా పురవాసులు, విద్యార్థులు సందర్శించటం జరిగిందన్నారు. ఇంతమంది తమ ఎక్స్‌పోలో స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయటం ఎంతో సంతోషాన్ని ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయనున్నామన్నారు. తాము అడిగిన వెంటనే ఈ ఎక్స్‌పోను నెల్లూరులో ఏర్పాటుచేసేందుకు సంసిద్ధం వ్యక్తంచేసిన విజయవాడ న్యూ మీస్మాటిక్ అండ్ ఫిలాటెలిక్ అసోసియేషన్ సభ్యులు శ్రీదర్ కొమ్మూరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోని అన్నీ దేశాలకు చెందిన నోట్లు, కాయిన్స్, అనేక దేశాలకు చెందిన స్టాంపులు, మనదేశానికి చెందిన ప్రాచీన సంస్కృతి, సంపదలను తెలియజేసే రాజుల కాలంనాటి నాణేలు, అతి ఖరీదైన మోటారు సైకిళ్లను ఈ ప్రదర్శలో ఉంచామని, సందర్శకులనుండి తమను విశేష ఆదరణ లబిందించన్నారు. ఈ ఎక్స్‌పోను వియజవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిధులను వారు శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ సుఖదా దాస్, ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పట్టించుకునే తీరికే కావలి ఎమ్మెల్యేకు లేదు



**కావలి, జనవరి 29 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజల సమస్యలు పట్టించుకునే తీరికే లేదని, జగన్‌రెడ్డి పాలనలో వైసిపి నేతలు ప్రజలు సొమ్ముని దోచుకొని తింటున్నారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దుయ్యబట్టారు. కావలి పట్టణ 39వ వార్డులో ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాలేపాటి, టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ వార్డులోని ప్రజల కష్టాల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జగన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా సక్రమంగా నిర్వహించలేదన్నారు. సంక్షేమం మాటున భారీ అవినీతి జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ దోపిడీ, చేతగాని పరిపాలనపై తెలుగుదేశం పార్టీ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో అక్రమాలు, దాడులు, అవినీతి ఇష్టారాజ్యంగా సాగుతోందన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. దళితులకు రక్షణ లేకుండాపోయిందన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని గద్దెనెక్కించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్, ద్రోణాదుల వాసంతి, పోతుగంటి శ్రీకాంత్, తోట కళ్యాణ్,బూసి రాజేష్, కె.మనోజ్, ఖాదరాలి, మహిళా నేతలు శ్రీలక్ష్మి, కుళ్లూరు అశ్వని, షేక్ మున్ని, జయంపు లిలావతి, లక్ష్మి, జూలి అరుణ, షేక్ బీబీజాన్, బూసి శేషమ్మ, నాగూర్, శివ, నలమోతు శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జగనన్న చేదోడు మూడో విడత

**నెల్లూరుటౌన్, జనవరి 29, ప్రభాతవార్త:** జగనన్న చేదోడు పథకం సోమవారం పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని బీసీ కార్పొరేషన్ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు వి.బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్స్‌కు సంబంధించి 30వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా జగనన్న చేదోడు పథకం సంబంధించి మూడో విడత ఆర్థిక సహాయము విడుదల చేయనున్నారని, నెల్లూరు జిల్లాలో రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్స్ సంబంధించి 18522 మంది లబ్దిదారులకు ఆర్థిక సాయం చేయనున్నారని తెలిపారు.

## నీకు టిక్కెట్టు వచ్చేది కలలో మాట



**నెల్లూరు జనవరి, ప్రభాతవార్త -వైద్యం** అవినీతి, ఐరన్‌లెగ్ అనిల్ నువ్వు లోకేష్‌ని తిడితే నీకు నగర నియోజకవర్గంలో టిక్కెట్టు వస్తుందని అని అనుకోవడం అది కల్లోని మాటేనని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని చిల్డ్రన్స్‌పార్కుకి దగ్గ రలో ఉన్న కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా.లోకేష్‌ని ఒరేయ్ అని అమర్యాదగా సంభోదిస్తె, మేము కూడా నిన్ను వెయ్యిసార్లు ఒరేయ్ అని పిలవాల్సి వస్తుందని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అనిల్‌కుమార్ యాదవ్‌ని హెచ్చరించాడు. నీ రాజకీయ జీవితమే మీచిన్నాన్న చావుతో మొదలైందని, అది మీ చిన్నాన్న చనిపోవడంతో దానినిన అడ్డపెట్టుకుని నువ్వు కార్పొరేటర్‌గా గెలిచావని, రాజశేఖర్‌రెడ్డి మరణిస్తే ఆ చావుని అడ్డపెట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచావని నీది చావుల గెలుపని ఎద్దేవా చేశాడు. ఆనం సోదరులతో 'ఢీ'కొని నేను కార్పొరేటర్‌గా గెలిచానని శ్రీనివాసులురెడ్డి గుర్తుచేశాడు. నీకు ఎమ్మెల్యేగా సీటు ఇప్పించిన ఆనం.వి వేకానందరెడ్డినే వెన్నుపోటు పొడిచిన ఘనుడు అనిల్‌దని కోటంరెడ్డి ఆరోపించారు. నీ జగన్ లాంటి చరిత్ర మా లోకేష్‌కు లేదన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం ప్రజలను చైతన్యవంతులుగా చేసేందుకు చేపట్టిన యాత్రని, నీ సీఎం జగన్‌లాగా రాజశేఖర్‌రెడ్డి చనిపోయాడని, నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని, ఆ ఛాన్స్ ఇచ్చి న తరువాత ఆయనలాగా ప్రజలని నాశనం చేసేందుకు కాదన్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి చని పోయినప్పుడు జగన్ పాదయాత్ర చేసుకునేందుకు చంద్రబాబునాయుడు ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా పోలీ సుల ప్రొటక్షన్‌తో పాదయాత్రకు అనుమతులు ఇచ్చాడని, జగన్‌లాగా 19 ఆంక్షలతో, సాయంత్రం 6గం టలకే మైకులు, పాదయాత్ర ఆపేయాలని నిబంధనలు పెట్టడం, ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల కమి షన్ రాత్రి 9గంటల సమయం ఇస్తుందన్నారు. జగన్‌లా కుట్రలు, కుతంత్రాలు చంద్రబాబు నాయుడు చేసి ఉంటే జగన్ కల్లబొల్లి పాదయాత్రలు చేసి ఉండేవాడాని ప్రశ్నించాడు. రాష్ట్రంలో మోసపోయిన జనాలకోసం లోకేష్ పాదయాత్ర చేస్తుంటే దానిపై అనిల్ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. లోకేష్ యాత్రకు జగన్ భయపడకపోతే నిబంధనలు ఎందుకుపెట్టారని ఆయన ప్రశ్నించాడు. అనిల్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తీవ్రస్థాయిలో అనిల్‌ని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. లోకేష్, చంద్రబాబునాయుడు సభలకు జనాలు భారీఎత్తున తరలివస్తుండడంతో భయపడి పాదయాత్రకు ఆంక్షలు విధిస్తున్నారని శ్రీని వాసులురెడ్డి ఆరోపించాడు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మరో ఏడాదిలో తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యంచెప్పారు. ఇప్పుడు ఓవర్ యాక్షన్ చేస్తున్న ప్రతి ఒక్కరికి అప్పుడు చుక్క లను చూపిస్తామన్నారు. కొంతమంది వైసీపీ నాయకులకు తొత్తులుగా ఉన్న పోలీసుల వల్ల పోలీసులందరికి చెడ్డపేరు వస్తోందని దానిని నియంత్రించుకోవాల్సిన బాధ్యత పోలీసు అసోసియేషన్ నాయకులపై ఉంద న్నారు. అప్పుడే పోలీసులపై ప్రజలకు నమ్మకం కుదురుతుందన్నారు. లోకేష్‌ను అసభ్యపదజాలంతో దూ షిస్తె ఇకపై టీడీపీ నేతలు చూస్తూ ఊరుకోరని మీరు ఎంత మాట అంటే అంతకంతకు తిరిగి మాట్లాడుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టి.సత్యనాగేశ్వరరావు, కప్పిర.శ్రీనివాసులు, మామిడాల.మధు, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, కువ్వారపు.బాలాజీ, తానే.మస్తాన్, ఆకుల.హనుమంతురావు, పసుపులేటి.మల్లిఖార్జున్, నన్నేసాహెబ్, కప్పిర.రేవతి, రామగిరి.సుబ్బు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు సంఘటితంగా ముందుకు వెళ్లాలి



**బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త** ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని సంఘటితంగా ఉండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అద్యక్షులు కనమర్లపూడి సుబ్రమణి ( సురేష్) అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఎస్ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆర్యవైశ్యులు సేవాత త్పరులని చెప్పారు. సమాజంలో ప్రతి సేవా కార్యక్రమంలో ఆర్యవైశ్యుల పాత్ర ఉంటుందని అన్నా రు.ఆ ర్యవైశ్యులలో ఎంతో మంది మహనీయులు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి తరం ముందుకు వెళ్లాలని సూచించారు.కేవలం వ్యాపారాలకే పరిమితం కాకుండా రాజకీయ రంగంలో కూడా రాణించాలని చెప్పారు.ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని ఆయన యువతను ఉద్దేశించి అన్నారు.ఈ కార ్యక్రమంలో భాగంగా మొట్టమొదట ఆయన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం ఆయనకు మహిళలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో జిల్లా సంఘం ప్రధా నకార్యదర్శి సోమిశెట్టి.వెంకటేశ్వర్లు, జిల్లా సంఘం గౌరవాద్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య, జిల్లా గౌరవ సంఘం సలహాదారు పేరకం వేణుగోపాలరావు, జిల్లా సంఘం మాజీ అద్యక్షులు మొగళ్లూరు వెంకట శేష య్య, జిల్లా సంఘం మాజీ అద్యక్షులు తిరివీది రాధాకృష్ణయ్య, జిల్లా సంఘం ప్రదానకార్యదర్శి సొల్లేటి ప్రభాకర్, జిల్లా సంఘం నాయకులు దుగ్గిశెట్టి హరినాద్ కార్యక్రమంలో ఉపన్యసించారు.కార్యక్రమంలో బు చ్చిరెడ్డిపాళెం ఆర్యవైశ్యనాయకులు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, ముల్లంగి వెంకటేశ్వర్లు ,మహా లక్ష్మమ్మ దేవస్థానం అద్యక్షులు బండారు వేణుగోపాల్, నాయకులు ఇమ్మడి శెట్టి గోవందయ్య,ఇమ్మడి శెట్టి సుబ్బారావు, యూత్‌నాయకులు ఇనుగూరు సునీల్,భలబద్ర మల్లికార్జున,గాదంశెట్టి శ్రీనివాసులు,పలువురు ఆర్యవైశ్యనాయకులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో సేవ చేయడం చాలా ఆనందంగా ఉంది



సంగం జనవరి 29 ప్రభాతవార్త సంగం మండలం అమరపునాయుడు కండ్రిక గ్రామంలో నిర్మాణంలో ఉన్న వృద్దుల ఆశ్రమా పనులను మాజీ ఎంపి లఘడపాటి రాజగోపాల్ తల్లి లఘడపాటి రామలక్ష్మమ్మ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆమె స్దానిక విలేఖర్లతో మాట్లాడుతు స్వగ్రామంలో సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు.మార్చి 23 న వృద్దుల ఆశ్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.స్వామి వారి ఆశీస్సులతో వృద్దుల సేవా చేయాలన్న లక్ష్యంతో ఈకార ్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక మంది వృద్దులు దూరప్రాంతాలలో ఉన్న తమ బిడ్డలను చూడలేకపోతున్నారని అలాంటి వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆశ్రమంలో ఎవ్వరైనా ఉండాలనుకున్నవారు ముందుగానే బుక్ చేసుకోవచ్చునని వారు తెలిపారు.ప్రశాంతమైన వాతావరణం,వైద్యసౌకర్యం, అన్ని హంగులతో ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె తెలుగుదేశం నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డితో కలిసి మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట పలువురు స్దానికులున్నారు.

## వాలంటీర్లు, గృహ సారధులు సమన్వయంతో పనిచేయాలి



కావలి, జనవరి 29 ప్రభాతవార్త సచివాలయ వాలంటీర్లు, గృహ సారధులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని 37వ వార్డు ఇన్‌చార్జ్, వైసిపి నేత దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. కావలి పట్టణ 37వ వార్డులో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఆదివారం గృహ సారధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వార్డు ప్రజలందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేయాలన్నారు. వార్డులో వున్న సమస్యలపై ఎప్పటికప్పుడు వాలంటీర్లు, గృహ సారధులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో ఆవుల సురేష్‌రెడ్డి, నందనవనం సీతారావమ్మ, చందు తదితరులు పాల్గొని మాట్లాడారు.